



# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

01 అక్టోబర్,2024 మంగళవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


# పారిశుద్ధ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- పారిశుద్ధ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి
- విద్య హక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో ఇంప్లిమెంట్ చేయాలి
- అంబేద్కర్ అభయ హస్తనీ వెంటనే ఇంప్లిమెంట్ చేయాలి
- మాదిగ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, కేసులన్నీ ఎత్తివేయాలి
- ఎస్సీ కార్పొరేషన్ లోన్స్‌లలో, ఇండస్ట్రీస్ లోన్స్‌లలో జాప్యం వద్దు
- అసైన్డ్ భూములను లావణి భూములకు పట్టాలివ్వాలి
- ఎస్సీ వర్గీకరణ విద్యోత్సవ సభలు అన్ని ఉమ్మడి జిల్లాలలో నిర్ణయించాలి




**నవభూమి తేదీ 30/09/2024 :** ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గుండా రమేష్ మాదిగ, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బోయపల్లి నరసింహులు మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపాగ జంగయ్య మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి బాల్ రాజ్ మాదిగ, దొబ్బలి ఆంజనేయులు మాదిగ, రాష్ట్ర కార్యదర్శి జోగు రామస్వామి మాదిగ, కుందేటి వెంకటయ్య మాదిగ, శేక్కులు మాదిగ, రాష్ట్ర సలహాదారులు నర్వ కృష్ణయ్య మాదిగ, మెదక్ జిల్లా అధ్యక్షులు దుర్గయ్య మాదిగ, నారాయణపేట జిల్లా అధ్యక్షులు ఎలుక బాలరాజు మాదిగ, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు పారుపల్లి వెంకటయ్య మాదిగ,జిల్లా అధ్యక్షులు పెద్దింటి రాజు మాదిగ, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మొగులయ్య సార్, మహిళా జిల్లా అధ్యక్షురాలు విద్యావతి, మెట్టు అంజమ్మ, మొగులయ్య మాదిగ, నాగరాజు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## భూదాన్ పోచంపల్లి నూతన విద్యాధికారిగా

# ప్రభాకర్

- ప్రభాకర్‌ను సన్మానిస్తున్న పీఆర్టీయూ నాయకులు

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 30 :** భూదాన్ పోచంపల్లి మండల నూతన విద్యాధికారి పి ప్రభాకర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలోనిజూలూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలకుగెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ప్రభాకర్ని నూతన విద్యాధికారిగా బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పాఠశాలలో ఉపాధ్యాయులు అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. మండలంలో నెలకొన్న సమస్యల పట్ల దృష్టి సారించి సక్రమంగా విద్య విధానం అమలు చేసే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మండల పిఆర్టియు ఆధ్వర్యంలో నాయకులు ఆయనను కలిసి శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మణిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సిరికొండ నరసింహ, ఎం అనిత, సత్యనారాయణ ,రాజారెడ్డి, మధుబాబు, వెంకట్ రెడ్డి, దానయ్య, తదితరులు ఉన్నారు.



# రెండుగా చీలిన కాంగ్రెస్



**మిర్యాలగూడ–నవభూమి :** మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీలో రాజకీయం రాజకీయ చైతన్యానికి పేరొందిన మిర్యాలగూడలో రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. తెలంగాణ ఏర్పడిన తొలినాళ్లలోనే కాంగ్రెస్ హవాను కొనసాగించిన ఈ నియోజకవర్గంలో నాయకుల పార్టీ ఫిరాయింపులతో ఒక్కసారిగా రాజకీయ సమీకరణాలు మారిపోయాయి. కాంగ్రెస్ శ్రేణులు భారీగా బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో నియోజకవర్గం గులాబీమయంగా మారింది. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న అధికార పార్టీ ఆ పార్టీ నేతనే ఎమ్మెల్యేగా ఉండడంతో రాజకీయ చక్రాన్ని తిప్పారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలే గులాబి నాయకులు, కార్యకర్తలుగా మారిపోయారు. ఆ సమయంలో పట్టు కోసం పాకులాడిన కాంగ్రెస్ గత ఎన్నికల్లో సత్తా చాటడంతో మళ్లీ అధికారంలో వార్ మొదలైంది.పాత, కొత్త అనే నినాదంతో నాయకులు ఎవరికి వారే యమునా తీరేగా వ్యవహరిస్తున్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యే నియోజకవర్గంలో తన పట్టు కోసం రాజకీయ వ్యూహంలో భాగంగా తనకు వ్యతిరేకంగా పనిచేసి ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరిన నాయకులను అణచివేసే పనిలో రాజకీయ చక్రం తిప్పుతున్నారు. ఈ నేపథ్యంలో మిర్యాలగూడలో అధికార పార్టీలోనే రోజుకో పరిణామం చోటు చేసుకోవడంతో ప్రజల్లో తీవ్ర చర్చ కొనసాగుతుంది.ఎమ్మెల్యే వర్సస్ ఛైర్మన్మిర్యాలగూడ నియోజకవర్గానికి ఆయువు పట్టుగా ఉన్న మిర్యాలగూడ పట్టణంలో 48 వార్డులు ఉన్నాయి. 90వేలకు పైగా ఓటర్లు ఉన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపోటములను నిర్ణయించే ఈ పట్టణంలో అధికార పార్టీ ఎమ్మెల్యే, ఛైర్మన్ పట్టు కోసం పోటీ పడుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కూడా అదే పార్టీ నుంచి గెలుపొందారు. గత మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గెలుపొందిన 18 మంది కౌన్సిలర్లు బీఎల్ఆర్ తరఫున ఉన్నారు.మరొక బీఆర్ఎస్ కౌన్సిలర్, మరో కమ్యూనిస్టు పార్టీ కౌన్సిలర్ అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్‌లో చేరడంతో ఎమ్మెల్యే వర్గంలో కౌన్సిలర్ల సంఖ్య 23కు చేరుకుంది. పార్లమెంట్ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ పార్టీలో ఉన్న మున్సిపల్ ఛైర్మన్‌తోపాటు ఆయన వర్గానికి చెందిన 13 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు. వారి చేరికను ముందునుంచే వ్యతిరేకించిన ఎమ్మెల్యే, ఆయన అనుచరులతోపాటు మిర్యాలగూడకు చెందిన డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ కూడా వ్యతిరేకించినా.. పార్టీ పెద్దల సూచనల మేరకు ఒకే చెప్పాల్సి వచ్చింది. ఇక అప్పటి నుంచే అసలు కథ మొదలైంది.సభా వేదికలపై అవమానం.. దూరంగా ఛైర్మన్ఎమ్మెల్యే, చైర్మన్ మధ్య వార్ వాతావరణం ఇటీవల ప్రభుత్వ కార్యక్రమాల్లో బహిర్గతం అవుతున్నది. సభా వేదికలపైకి మున్సిపల్ ప్రథమ పౌరుడు అయిన ఛైర్మన్‌ను పిలువకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఆగస్టు 15న ఎన్ఎస్పీ క్యాంప్ గ్రౌండ్‌లో 100 అడుగుల జాతీయ జెండాను ఎగురవేయగా అక్కడికి హాజరైన చైర్మన్ భార్గవ్‌ను సభా వేదికపై పిలువకపోవడంతో అవమానానికి గురయ్యాడు. ఇటీవల పట్టణంలోని వై జంక్షన్ వద్ద రూ.150కోట్లతో నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ల బ్రిడ్జి శంకుస్థాపనకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరు కాగా.. ఆ వేదికపై ఉన్న ఫ్లెక్సీలో ఛైర్మన్ ఫొటోను ప్రత్యేకంగా ఓ బాక్స్‌లో వేసి అతికించినట్లు ఉండడం పలువురు చర్చించుకున్నారు.ఆ కార్యక్రమానికి చైర్మన్ హాజరు కాలేదు. రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే చైర్మన్‌కు తెలియకుండా మున్సిపాలిటీలో మున్సిపల్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సబ్ కలెక్టర్‌ను ఆహ్వానించి సమస్యలను చెప్తే పరిష్కరిస్తామని, పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి నెం.1గా మార్చాలని సూచించారు. ఆ సమయంలో ఛైర్మన్ మాటను ఎవరూ వినవద్దని, తాను చెప్పిన విధంగానే చేయాలని అధికారులకు, సిబ్బందిని ఆదేశించినట్లు సమాచారం. దాంతో చైర్మన్ శుక్రవారం అత్యవసరంగా సాధారణ సమావేశం నిర్వహించారు.కౌన్సిల్ సభ్యులను ఆహ్వానించగా ఎమ్మెల్యే వర్గానికి చెందిన కౌన్సిలర్లు ఎజెండా లోపభూయిష్టంగా ఉందని వాకౌట్ చేసి వెళ్లిపోయారు. వారితోపాటు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు కూడా వాకౌట్ చేయడంతో సమావేశం అర్ధాంతరంగా ముగిసింది. రోజురోజుకూ మారుతున్న పరిణామాలతో ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ మధ్య వార్‌ను మరింత బహిర్గతం చేస్తున్నాయి.మున్సిపాలిటీలో ఆధిపత్యం కోసం.భార్గవ్ ప్రదర్శించడంతో అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్లు సైతం గుర్రుగా ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం

### మృతుడు కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 30 :**ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న పురపాలక కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన రావుల నాగేష్ కుటుంబానికి సోమవారం తమతో చదువుకున్న సాటి పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయంతో పాటు నిత్యవసర వస్తువులను అందించారు.ఈ సందర్భంగా సుమారు 40 వేల రూపాయల నగదు తో పాటు నిత్యవసర వస్తువులను అందించారు. ఈ కార్యక్రమంలో పాక సాయికిరణ్, కళ్లెం రవీందర్ రెడ్డి, సైదుగాని శ్రీకాంత్, లంగారు భాస్కర్, అంబటి భాను, సంఘం శ్రవణ్, హితోష్ తదితరులు ఉన్నారు.

## ప్రజావాణిలో 17 దరఖాస్తులు

### సబ్ కలెక్టర్ అమిత్





**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 30 :-** మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం జరిగిన ప్రజావాణిలో సుమారు 17 దరఖాస్తులు, ఫిర్యాదులు వచ్చాయని సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ తెలిపారు. వచ్చిన దరఖాస్తులు, ఫిర్యాదులు సంబంధిత శాఖల అధికారులకు వెంటనే అందజేసినట్లు ఆయన తెలిపారు. వాటిని సత్వరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరామన్నారు మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ కు ఒకటి, సబ్ రిజిస్ట్రార్ కు ఒక, దామరచర్ల ఎంపీడీఓకు ఒక, తహసీల్దార్ దామరచర్లకు 4, తహసీల్దార్ మిర్యాలగూడకు ఒక, తహసీల్దార్ మాడ్గులపల్లి కు2, తహసీల్దార్ అనుములకు 1, తహసీల్దార్ పెద్దవూరకు 1, తహసిల్దార్ త్రిపురారంకు 1, పంచాయతీ కార్యదర్శి రామడుగులకు అందజేశారు. ప్రజావాణిలో డిఎఓ శ్రీనివాసశర్మ, తహసీల్దార్లు ఎన్.హరిబాబు, జవహర్, ఎండీ.సాథత్, మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, ఎంపీడిఓ శేషగిరిషర్మ, ఐసీడిఎస్ పిఓ ఆర్.మమత, మిషన్ భగీరథ డిఇఇ ఎండీ.అన్వర్ లు పాల్గొన్నారు.

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

## ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో హరితహారం

విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న ప్రిన్సిపల్ సురేష్ రెడ్డి







**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి. సెప్టెంబర్ 30 :** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్-ఎస్ యూనిట్ వన్. యూనిట్ 2 ఆధ్వర్యంలో స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగా హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సురేష్ రెడ్డి విద్యార్థులతో కలిసి కళాశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను భాగంగా పరిసరాల పరిశుభ్రత తో పాటు పచ్చదన ఎంతో ప్రాధాన్యతమైందని ఆయన తెలిపారు మొక్కలను నాటడమే కాకుండా సంరక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ సాయి వర్ధన్ ,జ్యోతి, అధ్యాపకులు తులసి, వెంకటేశ్వరరావు, రాజేశ్వరమ్మ, శివశంకర్ ,వెంకట్ రెడ్డి, సంతోష్ కుమార్, చందన, శ్రీదేవి, మంజుల, తదితరులు ఉన్నారు.

### వంద కట్టు పొట్టేలు కొట్టు దసరా బంపర్ ఆఫర్

## ధమాకా ప్రచారం వైరల్

◆ నిర్వహిస్తే కఠిన చర్యలు... సిఐ కరుణాకర్







**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 30 :** వంద కట్టు పొట్టేలు, మేకపోతు కొట్టు దసరా బంపర్ ఆఫర్ ను ప్రజలు నమ్మించి మోసగించేందుకు వాట్స్ యాప్ గ్రూపు, సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచరంలోకి తీసుకొచ్చారు. కొంతమంది దసరా ఉత్సవాలు అదునుగా భావించి గ్రామ ప్రజలు, బంధు మిత్రులకు దండం పెట్టీ దసరా బంపర్ ఆఫర్, జెర్రిపోతుల వారి దసరా ధమాకాలో వంద రూపాయలు కట్టు మేకపోతు, గొర్రెపోటేళ్లు పట్టు కెళ్లు అని ఫ్లెక్సీలు రూపొందించి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. అయితే బంపర్ ఆఫర్ డ్రా అక్టోబర్ 10 గంటలకు బొడ్రాయి వద్ద తీస్తారని మొదటి బహుమతిగా మేకపోతు, రెండో బహుమతిగా 2 పేపర్ ఫుల్ బాటిల్స్, మూడో బహుమతిగా బ్లెండర్స్ ప్రైడ్ 2 ఫుల్ బాటిల్స్, నాలుగో బహుమతిగా రెండు కోడి పుంజులు, ఐదో బహుమతిగా బీర్ల కాటన్ ఇస్తామని పేర్కొన్నారు. జెరిపోతుల వారి దసరా ధమాకాలో అక్టోబర్ 10 మధ్యాహ్నం లక్కీ డ్రా తీస్తారని గెలిచిన వారికి గొర్రె పొట్టేలు మాత్రమే ఇస్తామని పేర్కొన్నారు. ఈ విషయం సోషల్ మీడియాలో గమనించిన ఒన్ టౌన్ పోలీస్ ఇన్స్పెక్టర్ కోట కరుణాకర్ ఇలాంటి ఆఫర్లు, ధమాకాలకు ప్రజలు మోసపోవద్దని కోరారు. మిర్యాలగూడ పట్టణం పరిసరాల్లో ఇలాంటి ప్రకటనలకు ఆకర్షింప బడి మోసపోవద్దని ఆయన తెలిపారు. ఎవరు ఏమైనా ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే పోలీసులకు తెలియ జేయాలని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## హామీల అమలులో కాంగ్రెస్ సర్కారు విఫలం

**నార్కట్‌పల్లి-నవభూమి,** షరతులు లేకుండా రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని పోలీస్ కాంప్లెక్స్ ఆవరణలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి రైతు ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ అంశంపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితోపాటు మంత్రులు తలా ఒక ప్రకటన చేస్తున్నారని,

# పోషణ మాసం విజయవంతం



**మిర్యాలగూడ సెప్టెంబర్ 30** :పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ఐసీడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో సీడీపీఓ ఆర్.మమత ఆధ్వర్యంలో పోషణ మాసంలో భాగంగా సోమవారం షెడ్యూల్ ప్రకారం చిల్లాపురం సెక్టార్ పరిధిలోని శ్రీనివాసనగర్ అంగన్వాడి కేంద్రంలో ఐసీడిఎస్, వైద్యారోగ్య సూపర్వైజర్లతో సంయుక్త సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఆశవర్కర్స్, అంగన్వాడి టీచర్స్, ఐసీడిఎస్ సూపర్వైజర్, ఆరోగ్య పర్యవేక్షకుడు పోషణ మాసం అనుభవాన్ని సంయుక్తంగా చర్చించారు. ఉత్తమ అభ్యాసాలను డాక్యుమెంట్ చేయడానికి రాబోయే విహెచ్ఎస్ఎన్డి కోసం షెడ్యూల్ ను చర్చించిపోషణ మాసంలో సాధించిన కార్యక్రమాలను సమీక్షించి పోషణమాస విజయాలను జరిపారు. పోషకాహారం ఆరోగ్యం ,పరిశుభ్రత కార్యక్రమం ను నిర్వహించడం జరిగింది. అదేవిదంగా వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు అంగన్వాడీ కేంద్రాలలో లభించే పౌష్టికాహార పదార్థాలను గురించి వివరించారు కార్యక్రమంలో సూపర్ వైజర్ వాణి, సెక్టార్ లెవెల్లో అందరూ అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పురపాలక పరిశుభ్రతకు కొరకు ప్రజలు సహకరించాలి

## మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్



**నవభూమి** : భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో సోమవారం పురపాలక సంఘంలో సాధారణ సమావేశాన్ని మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించగా ఈ సందర్భంగా సమావేశంలో పట్టణ నీటి సరఫరా నిర్వహణ, పారిశుద్ధం పై తీసుకునే చర్యలపై తీర్మానం చేస్తారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ పచ్చదనం పరిశుభ్రత కొరకు ప్రజల తోడ్పాటు ఎంతో అవసరమని ఆమె తెలిపారు. ప్రజలు సహకరించినప్పుడే మున్సిపల్ స్వచ్ఛతను ఉంటుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వర్లు నాయక్. వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి,కౌన్సిలర్లు కొంగరి కృష్ణ పెద్దల చక్రపాణి,సా మల మల్లారెడ్డి ,భోగభానుమతి విష్ణు, కుడికాలఅఖిల బలరాం, కో ఆప్షన్ సభ్యులు జల్లి నరసింహ, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటిల్లో గోల్డ్ మెడల్స్ సాధించిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు



***మిర్యాలగూడ నవభూమి సెప్టెంబర్ 30*** : ఈ నెల 29న మిర్యాలగూడ లోని రైస్ మిలర్స్ అసోసియేషన్ హాల్లో సుమన్ షాటోఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 22వ జాతీయ స్థాయి కరాటే పోటిల్లో మిర్యాలగూడ మండలం తుంగపాడ్ తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సిల్వర్ బ్రౌంజ్ మెడల్స్ సాదించారు. సోమవారం పాఠశాల లో మెడల్స్ గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ లోగిశెట్టి రంజిత ఉపాధ్యాయులు కరాటే మాస్టర్ పోతుగంటి శ్రీనివాస్ ను విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మహిళలు నేటి సమాజంలో ఆత్మ రక్షణ కొరకు కరాటే శిక్షణ పొందాలన్నారు. ప్రభుత్వం ఆడపిల్లల భద్రత కోసం పాఠశాలలో కరాటే శిక్షణ అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోటేష్ వెంకటేష్, పీడీ సుశీల విద్యార్థులు పాల్గొన్నారు.

# వారం రోజులుగా తాళం వేసిన ఆయుర్వేద వైద్యశాల

- ◆ సమయపాలన పాటించని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులు




**పెన్ పహాడ్, సెప్టెంబర్30( నవ భూమి )** : పురాతన కాలంలో ఆయుర్వేద వైద్యం ఎంతో ప్రాచీనంలో ఉండేది. అన్ని వ్యాధులకు ఆయుర్వేదంలో చికిత్స ఉండేది. ఈ ఆయుర్వేద మందులకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. ఇంగ్లీష్ మందుల కూడా తగ్గని వ్యాధులకు కూడా ఆయుర్వేదంలో చికిత్స ఉన్నది. మండలంలో 29 గ్రామపంచాయతీలకు 34 వేల ఓటర్ల గాను మండలంలో ఒకటే ప్రభుత్వా ఆయుర్వేద వైద్యశాల కలదు. అందులో ఒక్క రెగ్యులర్ వైద్యులు లేరు. వైద్య అధికారి లేక ఔట్సోర్సింగ్ లో అసిస్టెంట్ ని నియమించారు. ఆ వైద్యురాలు ఎప్పుడు వస్తుందో తెలియదు ఎప్పుడు వెళ్తుందో తెలియదు. చికిత్స కోసం వెళ్ళిన ప్రజలు నిరాశతో వెను తిరిగాల్సిన పరిస్థితి నెలకొన్నది. మండల ప్రజలు చికిత్స కోసం వెళితే ఆ మేడం ఎప్పుడు అందుబాటులో ఉంటుందో తెలియని పరిస్థితిలో ఆ ఆయుర్వేద వైద్యశాలకు వెళ్లడమే మానేశారు. మండల ప్రజలు ఆ వైద్యులు సమయపాలన పాటించడం లేదని. వచ్చిన సాయంత్రం ఐదు గంటల వరకు ఉండటం లేదని ఆరోపిస్తున్నారు.వివరణ కొరకు ఆయుర్వేద వైద్యాధికారిని ఫోన్ ద్వారా సంప్రదించగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు.ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారొ వేచి చూడాల్సిందే.

# పుట్టం'గండ్లు'



**పెద్దడిశర్లపల్లి–నవభూమి** : నల్లగొండ జిల్లాతోపాటు హైదరాబాద్ జంట నగరాల ఆశల సౌధం ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టుకు గుండెకాయలాంటి సిస్టర్న్‌ను నాణ్యత లోపాలు వెంటాడుతున్నాయి. నిర్మాణం సమయంలో సమైక్య పాలకుల పర్యవేక్షణ లోపంతో నాసిరకంగా పనులు చేపట్టారు. దాంతో తరచుగా లీకేజీలతో పాటు ఇతర నిర్మాణాలు ధ్వంసమవుతున్నాయి.ప్రాజెక్టు నిర్మించి 25 సంవత్సరాలలోనే ఒక్కొక్కటి శిథిలమై ఇరిగేషన్ అధికారులను కలవరపెడుతున్నాయి. అప్పటి కాంగ్రెస్ హయాంలోనే నాణ్యత లోపాలు పూర్తి స్థాయిలో బయట పడ్డా తాత్కాలిక మరమ్మతులతో చేతులు దులుపుకున్నారే తప్ప శాశ్వత మరమ్మతులు చేపట్టలేక పోయారు. దీంతో జిల్లాకు సాగు, తాగునీటితోపాటు జంటనగరాలకు తాగునీరు అందించే ఆశల సౌధంపై నీలి నీడలు కమ్ముకున్నాయి.

**1988లో ప్రారంభం**

సాగర్ వెనుక జలాల నుంచి ఆసియా ఖండంలోనే అతి పెద్ద ఎత్తిపోతల పథకంగా పుట్టంగండి వద్ద ఎస్ఎల్‌బీసీ నామకరణ చేసి 1988లో ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ తర్వాత 2001 సెప్టెంబర్‌లో చంద్రబాబు నాయడు మోటర్లను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు కృషి చేయడంతో దీనికి ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు (ఏఎమ్మార్పీ)గా మార్చారు.ఇందులో భాగంగా పుట్టంగండి పంపుహౌజ్ నుంచి 80 మెగావాట్ల హెచ్‌పీ సామర్థ్యం కలిగిన నాలుగు మోటార్ల ద్వారా 200 ఫీట్ల ఎత్తులోకి ఎత్తిపోసేందుకు రెండు గుట్టల నడుమ సిస్టర్న్‌ను 2.2 కిలోమీటర్ల పొడవునా 0.30 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించారు. అప్పుడు నిర్మాణం చేపట్టిన కంపెనీ నిర్లక్ష్యంతో పనులు చేయడంతో ప్రాజెక్టు ప్రారంభించిన పది సంవత్సరాలలోపే నాణ్యత లోపాలు బయట పడ్డాయి. సిస్టర్న్ ఇన్‌టెక్ స్ట్రక్చర్ నుంచి రోజురోజుకూ సీపేజీ నీరు పెరుగడంతో ఇన్‌టెక్ స్ట్రక్చర్ కూడా పూర్తిగా దెబ్బతిన్నది. దీంతో పక్కనే ఆనుకున్న రెండు గుట్టల నడుమ నిర్మించిన మట్టికట్ట కూడా కుంగి పోవడంతో తాత్కాలికంగా మట్టికట్టను వెనుక నుంచి ధృడ పర్చారు.అప్పటీ జేపీ కంపెనీ ప్రతినిధుల సూచనమేరకు ర్యాక్ ఫిల్ డ్యామ్ ఏర్పాటు చేశారు. ఇన్‌టెక్ స్ట్రక్చర్ నుంచి పెద్ద ఎత్తున సీపేజీ వాటర్ బయటకు రావడంతో తాత్కాలికంగా గ్రౌటింగ్ ( సిమెంట్ లోపలికి పంపించడం) చేపట్టారు. దీంతో నాలుగు మోటార్లు నడిపితే సిస్టర్న్ ప్రమాదమని హెచ్చరించడంతో మూడు మోటార్లు కొద్ది రోజుల పాటు నడిపించారు. దీంతో పాటు కట్టకు ఒక వైపు నిర్మించిన ప్యారా ఫిట్ వాల్ 1.7 కిలోమీటర్ల వద్ద గతంలో 40 మీటర్ల పొడవునా పడిపోగా తాజాగా 1 కిలోమీటర్ల వద్ద 50 మీటర్ల పొడవునా పూర్తిగా పడిపోయింది. కట్టకు రక్షణగా ఉండాల్సిన గోడ కూలి లోపలి భాగంలో పడిపోవడంతో నీటి ఒత్తిడికి మట్టి కట్టపై భారం పడుతుంది.ముఖ్యంగా గతంలో మట్టి కట్ట ప్రమాదకరంగా మారిన ప్రదేశంలో ప్యారాఫిట్ వాల్ కూలిపోవడంతో తక్షణమే అధికారులు చర్యలకు దిగారు. శాశ్వత మరమ్మతులకు సమయంం పడుతున్న నేపథ్యంలో శనివారం నుంచి ఇరిగేషన్ ఉన్నతాధికారులు తాత్కాలికంగా మట్టిని బస్తాలలో నింపి కూలిన ప్రదేశంలోఅడ్డుగా వేస్తున్నారు. కానీ ప్రస్తుతం పడిపోయిన ప్యారా ఫిట్ వాల్ గతంలో మట్టి కట్ట దెబ్బతిన్న ప్రాంతంలో కావడంతో త్వరితగతిన మరమ్మతులు చేపట్టాల్సి ఉంటుందని అధికారుల భావిస్తున్నారు.తిరిగి శాశ్వత మరమ్మతులకు అంచనాలు రూపొదించి ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. ఏదైమైనా ఆసియా ఖండంలోనే అతి పెద్ద ఎత్తిపోతల పథకమైన ఏఎమ్మార్పీ సిస్టర్న్ రోజురోజుకు నాణ్యత లోపాలతో శిథిలం కావడం భవిష్యత్తులో ప్రాజెక్టు మనుగడే ముప్పు అని నిపుణులు భావిస్తున్నారు. ప్రభుత్వం ప్రాజెక్టుపై చొరవ చూపి శాశ్వత మరమ్మత్తుల దిశగా అడుగులు వేయాల్సి ఉంది.

# అండగా ఉంటాం.. అధైర్య పడొద్దు

**బొడ్రాయిబజార్–నవభూమి** : పేదలకు అండగా ఉంటాం.. ఎవరూ అధైర్య పడొద్దని.. ప్రజల పక్షాన పోరాడేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రా హైదరాబాద్‌కు మాత్రమే పరిమితం కాకుండా సూర్యాపేట జిల్లాకు రావడంతో స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తూ ఆదివారం సూర్యాపేటలోని ఎమ్మెల్యే కార్యాలయానికి వచ్చారు.వందలాది కుటుంబాలు రావడంతో వారందరినీ ఒక్క దగ్గర కూర్చోబెట్టి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి భరోసా కల్పించారు.భయాందోళనలు వద్దని, కొట్లాడుదామని.. ప్రజల జీవితాలతో ఆడుకుంటామంటే ఊరుకునేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజల పక్షాన పోరాడేది బీఆర్ఎస్ మాత్రమేనని, తన ప్రాణం పోయినా ప్రజలకు అన్యాయం జరుగనివ్వనని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని పదేండ్లపాటు ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి చేస్తే కాంగ్రెస్ పార్టీ అరాచకాలు చేస్తుందని విమర్శించారు.బీఆర్ఎస్ ప్రజలకు అండగా ఉంటే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదల జీవితాలతో ఆడుకుంటున్నాడని మండిపడ్డారు.



నవభూమి


# అమరవీరుల ఆశయ సాధనకు కంకణ బద్ధులు కావాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి సుధాకర్ రెడ్డి



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 30** :మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామ సిపిఎం సీనియర్ నాయకులు దీప్లానాయక్ అనారోగ్యంతో మరణించగా పార్థివా దేహానికి సోమవారం సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఎర్రజెండా కప్పి నివాళులర్పించి జోహార్లు అర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ దిప్లా నాయక్ ఐలాపురం గ్రామంలో పేద ప్రజలకు హక్కుల సాధన కోసం జరిగిన అనేక పోరాటాలు పాల్గొన్నారని కమ్యూనిస్టు పార్టీపై శత్రువు పార్టీల దాడి ఉన్న నేపథ్యంలో పార్టీ కార్యకర్తల కోసం అహర్నిశలు కృషి చేసి ఐలాపురం గ్రామంలో పార్టీ నిర్మాణం గావించడంలో ప్రధాన పాత్ర పోషించారని వారు తెలిపారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషిచేసి ఐలాపురం గ్రామంలో ఎర్రజెండ ఎగరవేయడానికి భవిష్యత్ తరానికి స్ఫూర్తిని కావాలని నేటి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు పగిరోజు రామ్మూర్తి, నాయకులు హనుమానాయక్, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, శ్రీనునాయక్, తెజావత్ కృష్ణ, బాలాజీ నాయక్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# రంగు రంగుల పూలలా కుల మతాలకతీతంగా కలిమెలిసి నడవాలి

### ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 30** :మిర్యాలగూడ పట్టణంలోని చైతన్య నగర్ ఆదిత్య స్కూల్లో సోమవారం నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ బతుకమ్మ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులతో కలసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ మన తెలంగాణ రాష్ట్ర పండుగ, సంప్రదాయ పండుగ, మన ఇంటి ఆడపడుచుల పండుగ బతుకమ్మ గొప్ప పండుగను రెండు రోజుల ముందుగానే విద్యార్థులతో కలసి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. బతుకమ్మలో ఎలాగైతే రంగు రంగుల, రకరకాల పూవులతో అలంకరిస్తారో అలాగే మనందరం కుల, మత, వర్గ విబేధాలు లేకుండా కలసిమెలసి ఉండాలన్నారు. సంప్రదాయ పండుగలను నిర్వహిస్తూ విద్యార్థులకు సంప్రదాయాలను తెలియజేస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ-1గా లోకేష్ కుమార్



**మిర్యాలగూడ సెప్టెంబర్ 30** :- మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ-1 గా పి. లోకేష్ కుమార్ సోమవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఒక ఎస్ఐ మాత్రమే ఇద్దరు నియమితులయ్యారు. ఎస్ఐ - 2బాధ్యతలు చేపట్టాల్సి ఉంది.

# పోరుబాటలో ట్రిపుల్ ఆర్ బాధితులు



**నల్లగొండ-నవభూమి** : ట్రిపుల్ ఆర్ దక్షిణభాగంలో ఇష్టారాజ్యంగా చేస్తున్న అలైన్‌మెంట్ మార్పులతో పాటు ఉత్తరభాగంలో ఇవ్వజూపుతున్న పరిహారం దేనికి సరిపోదని బాధితులు నిత్యం తమ ఆందోళనలు కొనసాగిస్తూనే ఉన్నారు. కొద్దిరోజులుగా పార్టీలకు అతీతంగా ట్రిపుల్ ఆర్‌లో భూములు, ఇండ్లు, ఖాళీ ప్లాట్లు కోల్పోతున్న బాధితులంతా ఒక్కతాటిపైకి వచ్చి పోరుబాట పట్టారు. ఇప్పటికే దశలవారీగా ఎక్కడికక్కడే తమ నిరసన వ్యక్తం చేస్తూ వస్తున్నారు. ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్పులు, ఇవ్వాలనుకుంటున్న పరిహారంపై స్థానిక అధికారుల నుంచి జిల్లా కలెక్టర్ల దాకా తమ గోడును వెల్లబోసుకున్నారు. అదేవిధంగా అధికార కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతోపాటు బీజేపీ, బీఆర్ఎస్‌కు చెందిన రాష్ట్ర నేతలను కలిసి తమ ఆవేదనను విన్నవించారు.చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో దక్షిణ, ఉత్తర భాగాలు కలిసే జంక్షన్‌ను ఉన్నట్టుండి పెంచడం వల్ల జరిగే అదనపు నష్టాన్ని వివరిస్తూ తమకు న్యాయం జరిగేలా చూడాలని వేడుకున్నారు. జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో పాటు స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం తరపున తమ గురించి ఆలోచించాలని పలుమార్లు కలిశారు. ట్రిపుల్‌ఆర్‌కు తాము వ్యతిరేకం కాదంటూనే వాస్తవ అవసరాల మేరకే అలైన్‌మెంట్‌ను రూపొందించి అందుకు అనుగుణంగా భూమి సేకరించాలని విజ్ఞప్తి చేశారు. కానీ ప్రభుత్వం వైపు నుంచీ.. అధికార పార్టీ ముఖ్యుల నుంచి కూడా సరైన స్పందన రాకపోవడంతో బాధితులు తమ పోరాటం ఉధృతం చేసేందుకు సిద్ధమవుతున్నారు.చౌటుప్పల్‌తో పాటు వలిగొండ మండలంలోని పలు గ్రామాల బాధితులు శుక్రవారం ఐక్యపోరాట వేదిక ఆధ్వర్యంలో చౌటుప్పల్ సమీపంలోని శుభం కన్వెన్షన్‌హాల్‌లో భేటీ అయ్యారు. దీనికి ట్రిపుల్ ఆలైన్‌మెంట్ మార్పు బాధితులతో పాటు తమ భూములు, ఆస్తులు కోల్పోతున్న నిర్వాసితులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఇందులో ఇప్పటివరకు తాము చేపట్టిన నిరసన, ఆందోళన కార్యక్రమాలపై సమీక్షించుకున్నారు. అయినా సరే ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో భవిష్యత్తు కార్యాచరణపై దృష్టి సారించాలని నిర్ణయించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ చౌటుప్పల్ మున్సిపాలిటీలో జంక్షన్ పరిధి పెరుగకుండా చూడాలని వీలైతే మున్సిపాలిటీ బయట నుంచి అలైన్‌మెంట్ మార్పు కోసం పోట్లాడాలని అనుకున్నారు. దీంతో పాటు అలైన్‌మెంట్‌లో పోతున్న భూములకు, ఇండ్లకు, ప్లాట్లకు పరిహారం కూడా మార్కెట్ రేట్లకు దరిదాపుల్లో ఇచ్చే వరకు పోరాడాలని పేర్కొన్నారు. వాస్తవంగా ఇక్కడ ఒక్కో ఎకరం కోటి రూపాయల నుంచి నాలుగు కోట్ల వరకు ధర పలుకుతున్నది. ప్లాట్ల ధరలు గజం 20వేల నుంచి 30వేల వరకు పలుకుతున్నాయి. కానీ ప్రభుత్వం ఎక్కువలో ఎక్కువగా ఎకరానికి 38లక్షల వరకు పరిహారంగా ఇచ్చే అవకాశాలు ఉన్నట్లుగా అంచనా వేశారు. తక్కువలో అంటే వలిగొండ మండలం వర్కట్‌పల్లి లాంటి చోట్ల ఎకరాకు 26లక్షల వరకు పరిహారం రావచ్చని భావిస్తున్నారు. మార్కెట్ ధరలో కనీసం 30శాతం కూడా పరిహారం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకోసమే తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని నిర్ణయించారు.న్యాయ స్థానాల్లో కేసులుప్రభుత్వంపై పోరాటాల ద్వారా ఒత్తిడి తెస్తూనే కోర్టుల మెట్లు ఎక్కాలని భావిస్తున్నారు. ఇప్పటికే రాయగిరి రైతులు హైకోర్టులో తమ సమస్యలతో న్యాయపోరాటం కొనసాగిస్తున్నారు. ఇక తాజాగా వలిగొండ మండలం వర్కట్‌పల్లి రైతులు కొందరు గురువారం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు తెలిసింది. పాత అలైన్‌మెంట్ ప్రకారమే భూములు సేకరించాలని, మార్కెట్ రేట్ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలన్న అంశాలతో కోర్టును ఆశ్రయించినట్లు రైతులు వెల్లడించారు. అయితే ఇదే మండలంలోని పహిల్వాన్‌పూర్, రెడ్డరేపాక, ప్రొద్దుటూర్‌లలో త్రీడీ నోటీసులు జారీ చేయగా వర్కుట్‌పల్లి, గోకారం రైతులు నిరాకరించారు. తమ గ్రామాల్లో ట్రిపుల్ సర్వేను సైతం అడ్డుకుంటున్నారు. ఇదే క్రమంలో హైకోర్టును కూడా ఆశ్రయించినట్లు తెలిసింది. ఇదే విధంగా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని బాధితులు సైతం లీగల్ పోరాటంపై చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. కొందరు బాధితులు ట్రిపుల్‌ఆర్‌లో తమకున్న భూములు లేదా ఆస్తులను మొత్తంగా ట్రిపుల్‌ఆర్‌లో కోల్పోవాల్సి వస్తుండడాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. అందుకే అందరూ కలిసి సమిష్టి పోరాటానికి సిద్ధమైనట్లు ఐక్యవేదిక నేతలు చింతల దామోదర్‌రెడ్డి, బూర్గు కృష్ణారెడ్డి ప్రకటించారు. 1న చలో ఇందిరాపార్క్అక్టోబర్ 1న భువనగిరి జిల్లా పరిధిలోని ట్రిపుల్‌ఆర్ బాధితులంతా చలో ఇందిరాపార్క్‌కు పిలుపునిచ్చారు. చౌటుప్పల్‌లో ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన బాధితుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయించారు. ప్రభుత్వ దృష్టికి వచ్చేలా ఇందిరాపార్క్ వద్ద రోజంతా ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేయాలన్నారు. అయితే చలో ఇందిరాపార్క్‌కు బాధితులంతా తమ కుటుంబసభ్యులతో సహా తరలివచ్చేలా చూడాలని భావిస్తున్నారు. ఈ ధర్నాకు రాష్ట్రంలోని అన్ని పార్టీల ముఖ్య నేతలను ఆహ్వానించాలని కూడా కార్యాచరణ సిద్ధం చేశారు. ప్రధాన పార్టీల పెద్దలతో పాటు ప్రజాసంఘాల నేతలను సైతం తమకు సంఘీభావం ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వీరంతా వచ్చి తమకు మద్దతు ఇస్తే తమ గోడు ప్రభుత్వం దృష్టికి పోతుందని, తద్వారా తమ ఉపశమనం లభించవచ్చన్న ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.భూమికి భూమి ఇవ్వాలిట్రిబుల్‌ఆర్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం భూమికి భూమి ఇచ్చి ఆదుకోవాలి. నాకు ఉన్న వ్యవసాయ భూమిలో రెండున్నర ఎకరాలు రోడ్డుకు పోతున్నది. రెక్కలు ముక్కలు చేసుకొని పైస పైస పోగేసి కొనుకున్న భూమిని రోడ్డు కోసం తీసుకుంటే నాకుటుంబం ఎట్ల బతుకాలే. ప్రభుత్వమే న్యాయం చేసి మమ్ములను ఆదుకోవాలి. రోడ్డుకు ఎంత భూమి పోతే అంత భూమిని ప్రభుత్వం దగ్గర పట్ల ఇయ్యాలె. లేకపోతే మా బతుకులు ఆగమే. ప్రభుత్వం భూమికి భూమి ఇస్తామంటేనే రోడ్డు కోసం భూమిస్తా లేకపోతే ఏ ఒక్క అధికారిని భూమిలోని అడుగుపెట్టనియ్య. ఎంతవరకైనా సరే, కోర్టులో చూసుకుంట.మాకు వ్యవసాయమే ఆధారంమా ముగ్గురు అన్నదమ్ముళం కలిసి 6 ఎకరాలు కష్టపడి కొనుకున్నం. దాంటో నాలుగున్నర ఎకరాలు పోతున్నది. మాకు వ్యవసాయమే పెద్ద దిక్కు. పంటలు పండించుకునే పిల్లలను చదివించినం. భూమిని నమ్ముకునే ఇన్నాళ్లు బతికినం. మాకు వేరే పని తెల్వదు. ఉన్న భూమి పోతే ఏమి పనిచేయాలి.

# కూలిన ఏఎమ్మార్పీ సిస్టర్న్ గోడ

**పెద్దఅడిశర్లపల్లి-నవభూమి** ఏఎమ్మార్పీ ప్రాజెక్టుకు గుండెకాయ లాంటి సిస్టర్న్ ప్యారపిట్‌వాల్ (పిట్టగోడ) గురువారం రాత్రి కూలింది. వరుసగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న గోడ మట్టి కుంగి 1వ కిలోమీటర్ వద్ద 50 మీటర్ల మేరకు కూలి లోపలి భాగంలో పడిపోయింది. ఇందుకు ప్రధాన కారణంగా ప్రాజెక్టు నిర్మాణంలోని లోపాలేనని తెలుస్తున్నది. గతంలో సిస్టర్న్ నిర్మాణం నాటి నుంచి సిపేజీ(జాలునీరు) లీకేజీ కావడంతో పాటు ఇంటెక్స్ స్ట్రెక్చర్ వద్ద మట్టి కట్ట కుంగింది.అప్పట్లో ఇది రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది. తక్షణమే నిపుణుల నివేదిక మేరకు రూ.2కోట్లతో ఇంటెక్ స్ట్రెక్చర్ గ్రౌండింగ్ చేపట్టి మట్టి కట్టకు జేపీ కంపెనీ నిపుణులతో ర్యాక్ ఫిల్‌డ్యామ్ నిర్మించారు. దీంతో కొద్ది రోజుల పాటు ఏఎమ్మార్పీ మూడు మోటార్లే నడుపాల్సిన పరిస్థితి ఏర్పడింది. తాజాగా ప్యారపిట్ వాల్ కూలడంతో ఇరిగేషన్ అధికారులు తాత్కాలిక చర్యలకు సిద్ధమయ్యారు. శుక్రవారం సీఈ అజయ్‌కుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి కూలిన ప్రదేశంలో సిమెంట్ బస్తాలను అడ్డుగా వేసి మట్టి కట్ట కూలకుండా తాత్కాలిక మరమ్మతులను వేగవంతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఈఈ సత్యనారాయణ, డీఈ నాగయ్య, జేఈ శ్రావణ్ ఉన్నారు.

# పిడిఎస్‌యు వలనే ప్రజాస్వామ్యం మిగిలింది

- పిడిఎస్‌యు యాభై ఏళ్ల ప్రయాణంలో నేను కూడా ఉన్నా :
- ప్రొఫెసర్ హరగోపాల్
- ఉస్మానియా ఠాగూర్ ఆడిటోరియంలో ఘనంగా స్వర్ణోత్సవ సభ




**హైదరాబాద్ సెప్టెంబర్ 30 (తుమ్మలపల్లి ప్రసాద్ / నవభూమి స్టేట్ బ్యూరో చీఫ్):** భారతదేశంలో ప్రజాస్వామ్యం కొద్దిగానైనా బ్రతికి ఉందంటే అది పి డి ఎస్ యు అనే విద్యార్థి సంఘం వల్లనేనని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) స్వర్ణోత్సవ సభ సోమవారం హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఠాగూర్ ఆడిటోరియంలో జరిగింది. ప్రస్తుత, మాజీ పి డి ఎస్ యు విద్యార్థులతో పాటు అనేక మంది మేధావులు పాల్గొన్న సభలో ప్రొఫెసర్ హరగోపాల్ తో పాటు ముఖ్య వక్తగా ముంబై హైకోర్టు రిటైర్డ్ జడ్జి, జస్టిస్ కోల్సా పాటిల్ మాట్లాడుతూ సమాజంలో జరిగే పోరాటాలే భవిష్యత్ తరాలకు ఆదర్శలౌతాయని, రాజ్యం, పాలకులు వారి మనుగడ కోసం సమాజ మార్పు కోసం జరిగే పోరాటాలను, పౌరుల ప్రజాస్వామిక హక్కులను ఎంతగా అణచివేయాలని చూస్తే అంతకు రెట్టింపు గౌరవం భవిష్యత్తులో ప్రజల ఇస్తారని ముంబై హైకోర్టు రిటైర్డ్ జడ్జి, జస్టిస్ కోల్సా పాటిల్ అన్నారు. సోమవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పి డి ఎస్ యు 50 వసంతాల స్వర్ణోత్సవ సభను పురస్కరించుకొని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల నుండి ఠాగూర్ ఆడిటోరియం వరకు రాష్ట్రం నలుమూలల నుండి తరలివచ్చిన వేలాదిమంది విద్యార్థులతో భారీ విద్యార్థి ప్రదర్శన నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు జీనా హై తో మర్ నా సీకో– కదం కదం పర్ లడ్ నా సికో అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ ప్రస్తుత, పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు విద్యార్థి అమరవీరులకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. విద్యార్థి



అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి విప్లవ జోహార్లు అర్పించింది. అనంతరం పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో జస్టిస్ కోల్సా పాటీల్, సెంట్రల్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ జి. హరగోపాల్, సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి, సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణ, పి.డి.ఎస్. యు. పూర్వ విద్యార్థి ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాశీం, ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు, ప్రొఫెసర్ గుమ్మడి అనురాధ, ప్రజా సంఘాల నాయకులు సి. హెచ్ శిరోమణి, ఎం.హన్మేష్, పి.డి.ఎస్.యు. పూర్వ

పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల అశోక్, జూపాక శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాన్ని మతోన్మాద ఫాసిజం ఆవహిస్తున్నదని ఇది దేశ లౌకిక వ్యవస్థకు, ప్రజల ఐక్యతకు చాలా ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. నేడు దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల హక్కులు హరించబడుతున్నాయని, బిజెపి, సంఘ్ పరివార్ శక్తుల దాష్టీకాలను ఎదిరించలేని నిస్సహాయ స్థితిలో అణగారిన వర్గాల ప్రజలు జీవచ్ఛవాల బ్రతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 54 ఏళ్ల క్రితమే ఉస్మానియా యూనివర్సిటీలో కుల, మతోన్మాదం యొక్క ప్రమాదాన్ని జార్జిరెడ్డి పసిగట్టి ప్రతిఘటించాడని, విద్యార్థుల్లో శాస్త్రీయ, ప్రగతిశీల, సమానత్వ భావాలను పెంపొందించాడని గుర్తు చేశారు. దేశంలో విద్య రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్, కార్పొరేట్, పెట్టుబడిదారి శక్తులకు కట్టబెట్టి పూర్తిగా వ్యాపారమయం చేసిందని దీంతో ప్రజలు డబ్బులు పెట్టి చదువును కొనుక్కునే పరిస్థితికి నెట్టి వేయబడ్డారని అన్నారు. 78 ఏళ్ల స్వాతంత్ర పాలనలో దేశములోని పేదలకు ఉచిత నాణ్యమైన విద్య, వైద్యం అందించడంలో ప్రభుత్వాలు విఫలమైనాయని దుయ్యబట్టారు. ఈ స్వర్ణోత్సవ సభకు వెస్ట్ బెంగాల్ నుండి ప్రియం, కర్ణాటక నుండి సరోవర్, అస్సాం మనోజ్ టీక్రీ, ఢిల్లీ తిరుపతి, ఆంధ్రప్రదేశ్ రాజేష్ లు ప్రతినిధులుగా హాజరై సందేశాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, ప్రవీణ్, సహాయ కార్యదర్శి భాస్కర్, పృథ్వీ, నరేందర్, అఖిల్, కర్క గణేష్, వెంకటేష్, లక్ష్మణ్, రాజేష్, సాయికుమార్, సురేష్, అనిల్, నరేష్, కావ్య తదితరులు పాల్గొన్నారు.











